www.jananinadam.com RNI NO:TGTEL/25/A0870
Follow:
# జననినాదం
ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం
తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

మంగళవారం 25 -08- 2026
సంపుటి : 2 సంచిక : 118
ఆసిఫాబాద్ Asifabad | హైదరాబాద్ Hyderabad | ఎడిటర్ : జాధవ్ రోహిదాష్ Editor: JADAV ROHIDAS | పేజీలు : 04 | వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



## శాసనసభ ఎస్సీ కులాల సంక్షేమ కమిటీ తొలి భేటీ

**కరీంనగర్ 24:** దళితుల సంక్షేమంపై చర్చహైదరాబాద్ లోని తెలంగాణ శాసనసభ స్పీకర్ ఛాంబర్ అసెంబ్లీ భవనంలో సోమవారం షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ తొలి సమావేశం జరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాత సంక్షేమ పథకాల ప్రభావంపై సమీక్ష చేపట్టాలని సభ్యులు సూచించారు. ఎస్సీ వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, ఉపాధి, గృహ, భూ పంపిణీ, ఆర్థిక అభివృద్ధి పథకాల అమలుపై చర్చ జరిగింది. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, గురుకులాలు,

2వ పేజీలో...



## అమెరికా టూర్ రద్దును ఊరికే వదలబోం...

***తెలంగాణ పెట్టుబడులను అడ్డుకునే కుట్ర***
***గుజరాత్కు బ్రాండ్ అంబాసిడర్ గా మోడీ***
***సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రధాని వ్యవహారం***
***పార్లమెంటులో కాంగ్రెస్ ఖచ్చితంగా నిలదీస్తుంది***
***నన్ను అడ్డుకున్నా.. నా లక్ష్యాన్ని అడ్డుకోలేరు***
***మిడియా సమావేశంలో సిఎం రేవంత్ మండిపాటు***

**హైదరాబాద్, ఆగస్ట్24:** పెట్టుబడుల సాధన కోసమే విదేశీ పర్యటనకు సంకల్పించామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. అయితే, దురుద్దేశపూర్వకంగా తన అమెరికా పర్యటనను కేంద్రం తిరస్కరించిం దని ఆరోపించారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరించాలనేదే సమాఖ్య స్ఫూర్తి అని తెలిపారు. అయితే అందుకు విరుద్ధంగా కేంద్ర విధానాలు ఉన్నాయని అన్నారు. వికసిత్ భారత్ 2047లో భాగంగా తెలంగాణ రైజింగ్ 2047ను ప్రకటించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లండన్ నుంచి తిరిగి వచ్చిన తరవాత సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ...

2వ పేజీలో...



## భూకబ్జాలను అరికట్టే సత్తా లేకపోతే రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

**ఎంపి ఈటలరాజేందర్**

**హైదరాబాద్24:** భూకబ్జాలను అరికట్టే సత్తా లేకపోతే రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఊర్లలో తాతల ఆస్తులు అమ్ముకుని తిరిగేవాన్ని తిరుగుబోతు అనేవారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి అదే పని చేస్తున్నారు. కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ ఏర్పడింది పేదలకు ఇళ్ళ జాగాలు ఇవ్వడానికి, వ్యాపారం చేయడానికి కాదు. రెండో తారీకు ఏర్పాటు చేసిన వేలంపాటను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు.
సోమవారం అయన కూకట్ పల్లిలో మీడియాతో మాట్లాడారు.ఈటల మాట్లాడుతూ నిజాం కాలంలో 1908లో వరదలు వచ్చినప్పుడు అనేక ఇళ్లు వరదల్లో కొట్టు పోయాయి. లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులు అయ్యారు. "సిటీ ఇంప్రూవ్మెంట్ బోర్డ్" 1911 లో నిజాం ఏర్పాటు చేసి ప్రజలకు ఇల్లు కట్టించారు. 1931 లో "సికింద్రాబాద్ ఇంప్రూవ్మెంట్ బోర్డ్" ఏర్పాటు చేశారు. ఈ బోర్డ్ 1960 లో

2వ పేజీలో...

## గౌరవెల్లి పూర్తి చేసి హుస్నాబాద్ను సస్యశ్యామలం చేస్తా

**: మంత్రి పొన్నం ప్రభాకర్**




**హుస్నాబాద్ 24:** మంత్రి మాట్లాడుతూ భూసేకరణ వేగవంతంరూ.250 కోట్ల నిధులు మంజూరుకాల్వల నిర్మాణానికి రైతులు సహకరించాలి.ఆయిల్ ఫామ్ సాగుతో అత్యధిక లాభాలురైతులు ఈ పంట సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలిఇంటింటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలివర్షపు నీటిని ఒడిసిపట్టడమే ప్రధాన లక్ష్యంరాష్ట్ర రవాణా బీసీ సంక్షేమం మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొండాపూర్ గ్రామంలో పల్లె పల్లెకు పొన్నం అన్న-పల్లె వల్లెలో ప్రజా పాలన కార్యక్రమం.చిగురుమామిడి: అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి హుస్నాబాద్ నియోజకవర్గాన్ని

2వ పేజీలో...

## కాంగ్రెస్ పెద్దలు తీసుకునే నిర్ణయం కోసం వేచిచూస్తున్నాం...

***కాంగ్రెస్ అధిష్టానం పరిశీలనలో కొండా సుష్మిత వ్యవహారం***
***సోషల్ మీడియాతో బతికేస్తున్న కెటిఆర్***
***మెదక్ లో కాంగ్రెస్ సమావేశంలో పిసిసి చీఫ్***



2వ పేజీలో...

**మెదక్,ఆగస్ట్ 24:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించిన తీరు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు పట్టుబడుతున్న పరిస్థితి రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సురేఖ అంశంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. సోమవారం మెదక్ హౌసింగ్ బోర్డులోని వినాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కొండా సురేఖ అంశాన్ని క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తోందని చెప్పారు. ఇప్పటికే ప్రిలిమినరీ రిపోర్ట్ను ఎఐసిసికి అందజేశామని..

## నాపై నిఘా పెట్టారు..సీఎంసోదరుడీపై ఎంపీ అర్వింద్ సంచలన ఆరోపణలు

**ముఖ్యమంత్రి సోదరుడి ఆదేశాలతో తనపై నిఘా పెట్టారని అర్వింద్ ఆరోపణ**
**ఏసీపీ స్థాయి అధికారి తన కదలికలను పర్యవేక్షిస్తున్నారని వెల్లడి**
**డీజీపీ సీవీ ఆనంద్ను ట్యాగ్ చేస్తూ ఎక్స్లో పోస్ట్**
**పోలీసులు రాజ్యాంగానికా, సీఎం కుటుంబానికా జవాబుదారీ అని ప్రశ్న**

నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సోమవారం తెలంగాణ ప్రభు త్వం, పోలీసు యంత్రాంగం పై సంచ లన ఆరోపణలు చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోదరుడి అదే శాల మేరకు, ఒక ఏసీపీ స్థాయి అధి కారి తన కదలికలపై నిఘా ఉంచినట్లు ఆయన ఆరోపించారు.అమెరికా టూర్ రద్దునుఊరికే వదతెలంగాణ పెట్టుబడులను అడ్డుకునే కుట్రగుజరాత్కు బ్రాండ్ అంబాసిడర్గా మోడీసమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రధాని వ్యవహారంపార్లమెంటులో కాంగ్రెస్ ఖచ్చితంగా నిలదీస్తుంది.నన్ను అడ్డుకున్నా.. నా లక్ష్యాన్ని అడ్డుకోలేరు.మీడియా సమావేశంలో సిఎం రేవంత్ మండిపాటుతెలంగాణలో పాలిటెక్నిక్ కాలేజీల బంద్జీవో 97ను వ్యతిరేకిస్తూ ఏబీవీపీ ఆందోళనరాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కాలేజీల బంద్కు పిలుపుజీవోను

2వ పేజీలో...



## మహిళలకు తమిళ సిఎం విజయ్ వరాలు

**ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల ప్రకటన**
**ట్రాన్స్ జెండర్లకు కూడా ఉచిత బస్సు సౌకర్యం**

**చెన్నై, ఆగస్ట్ 24:** తమిళనాడు అసెంబ్లీ వేదికగా మహిళలపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వరాల జల్లు కురిపించారు. ఎన్నికల హామీ మేరకు సోమవారం పలు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు అందించనున్నట్లు సీఎం విజయ్ ప్రకటించారు. 'అన్నపూర్ణి సూపర్ సేక్స్' పథకం కింద దీనిని అమలు చేయనున్నట్లు సీఎం విజయ్ పేర్కొన్నారు.లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు నేరుగా జమ అయ్యేలా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ఉచిత ఎల్పీజీ సిలిండర్ల పథకాన్ని వచ్చే ఏడాది పొంగల్ పండుగ నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ పథకం కింద సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. అలాగే రాష్ట్ర ఖజానాపై ఏడాదికి సుమారు రూ.4,000 కోట్ల వ్యయం



2వ పేజీలో...

## మహబూబాబాద్ జిల్లా,కలెక్టర్లు, డీఎఫ్ఓ లతో మంత్రి కొండా సురేఖ సన్నాహక సమావేశం




2వ పేజీలో...

**హైదరాబాద్24:** రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 25న నిర్వహించనున్న 'ప్రత్యేక వనమహోత్సవం' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులు (డీఎఫ్ఓ)తో మంత్రి సన్నాహక సమావేశం నిర్వహించారు.మంత్రి తన నివాసం నుంచి జూమ్ వేదికగా సమావేశంలో పాల్గొన్నారు. అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీం, పీసీసీఎఫ్ వినయ్కుమార్ అరణ్యభవన్ నుంచి సమావేశంలో పాల్గొన్నారు. పలువురు సీసీఎఫ్లు, సీఎఫ్లు, అటవీశాఖ అధికారులు హాజరయ్యారు.జిల్లాల వారీగా సమీక్షప్రత్యేక

## భూకబ్జాలను అరికట్టే సత్తా లేకపోతే రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

మొదటిపేజీ తరువాయి...

హౌసింగ్ బోర్డ్ గా మారింది. ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ భూములు కేటాయించడంతో పాటు రైతుల భూములు కూడా సేకరించారు. కూకట్పల్లి, కైతలాపూర్, హైదర్ నగర్ మూడు గ్రామాల పరిధిలో 1400 ఎకరాలు సేకరించారు. హౌసింగ్ బోర్డ్ ఉద్యోగులకు గజం 1 రూపాయి 25 పైసలకు ఇచ్చారు. ఆర్థిక స్తోమతను బట్టి కొనుక్కొనే విధంగా 66 గజాలు, 111 గజాలు, 311 గజాలు, 400 గజాలు ప్లాటింగ్ చేశారని అన్నారు.జేఎన్టీయూ కోసం హౌసింగ్ బోర్డ్ 100 ఎకరాలు లీజుకు ఇచ్చారు. హౌసింగ్ బోర్డ్ ఏర్పడింది పేదవారి సొంత ఇంటి కలను నెరవేర్చడానికి తప్ప వ్యాపారం చేయడానికి కాదు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2005-06 లో కూకట్పల్లిలో భూముల అమ్మకాలు మొదలుపెట్టారు. మలేషియా టౌన్షిప్ కు 36 ఎకరాలు, హిందూ ప్రాజెక్ట్ కు 70 ఎకరాలు, లోధాకు 18 ఎకరాలు, ఇండీస్ వన్ సిటీకి 12 ఎకరాలు అమ్మారు.స్కూలు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, దేవాలయాలు, హాస్పిటల్ కట్టుకోవడానికి స్థలాలు కరువయ్యాయి. ఖాళీగా ఉన్న జాగాలను వీటికి కేటాయించండి కానీ అమ్ముకోవద్దు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి కూడా రిప్రజెంటేషన్ ఇచ్చాము.




అయినా అమ్ముకుంటున్నారు. హౌసింగ్ బోర్డ్ చట్టం ప్రకారం పేదవారికి ఇళ్ళ జాగాలు ఇవ్వాలి తప్ప ఇలా అమ్ముకోవడానికి హక్కు లేదని అన్నారు.భూకబ్జాలను అరికట్టే సత్తా లేకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాను. బస్తీలలో పని చేసుకునేవారికి ఊరు అవతల డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తే.. అక్కడ పని లేక వారు.. చేపలను నీళ్లలో నుంచి బయట వేస్తే ఎలా కొట్టుకుని చచ్చిపోతాయో.. వారి పరిస్థితి కూడా అలానే ఉంది. ఎక్కడ ఉన్నవారికి అక్కడే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి ఇవ్వాలి. పేదవారికి కట్టించడానికి మనసు రావడం లేదా పేదవారి కోసమైతే బడ్జెట్ లేదా ఇందిర రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అన్నది కేవలం స్లోగన్ గానే మిగిలిపోయిందని అన్నారు.

## మహబూబాబాద్ జిల్లా,కలెక్టర్లు, డీఎఫ్ఓ లతో
# మంత్రి కొండా సురేఖ సన్నాహక సమావేశం

మొదటిపేజీ తరువాయి...

వనమహోత్సవం నిర్వహణకు జిల్లాల వారీగా చేపట్టిన ఏర్పాట్లు, ఇప్పటివరకు జరిగిన పురోగతిని మంత్రి సురేఖ సమీక్షించారు. కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంప్రత్యేక వనమహోత్సవంలో ప్రజలను పెద్దఎత్తున భాగస్వాములను చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపునకు వనమహోత్సవం దోహదపడేలా కార్యక్రమాలను నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి కోరారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య, లతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,అనంతరం సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన




సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం జిల్లా లక్ష్యాలను శాఖల వారీగా పూర్తి చేయుటకు పకడ్బందీగా ప్రణాళిక సిద్ధం చేయాలని రేపు జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ఈ సమావేశంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పీడీ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శాసనసభ ఎస్సీ కులాల సంక్షేమ కమిటీ తొలి భేటీ

మొదటిపేజీ తరువాయి...

హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సమావేశం అభిప్రాయపడింది. ఎస్సీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, విద్యా అవకాశాలు, ఉపాధి కల్పన వంటి అంశాలపై జిల్లా స్థాయి సమీక్షలు నిర్వహించాలని సమావేశం ప్రతిపాదించింది. ప్రభుత్వ శాఖల అధికారులు, సంక్షేమ శాఖల నుంచి సమగ్ర వివరాలు తీసుకుని, అవసరమైతే జిల్లాల పర్యటనలు చేపట్టాలని సభ్యులు కోరారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామెల్, ఎడ్మ బొజ్జు, కేఆర్ నాగరాజు, కె.మాణిక్ రావు, విజయుడు, కౌన్సిల్ సభ్యులు పింగిళి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్యతోపాటు ఆయా సభల అధికారులు పాల్గొన్నారు.



## గౌరవెల్లి పూర్తి చేసి హుస్నాబాద్‌ను సస్యశ్యామలం చేస్తా

మొదటిపేజీ తరువాయి...

సస్యశ్యామలం చేయడమే తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, ఇందుకోసం ప్రభుత్వం రూ.250 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. మూడు జిల్లాల కలెక్టర్లు భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రక్రియను వేగవంతం చేస్తున్నారని పేర్కొన్నారు.చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో సోమవారం పల్లె పల్లెకు పొన్నం అన్న-పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వల నిర్మాణానికి సంబంధించి రైతులు సహకరించాలని మంత్రి కోరారు. భూసేకరణ ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అందరూ సహకరిస్తే, భూములు సేకరించిన వెంటనే అర్హులైన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంపై ప్రత్యేక చొరవ




చూపుతున్నారని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుంచి వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను మంత్రి స్వీకరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో షర్మిల, డీపీవో జగదీశ్వర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ మర్క రాజ్‌కుమార్, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో రామ్మోహనాచారి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పెద్దలు తీసుకునే నిర్ణయం కోసం వేచిచూస్తున్నాం...

మొదటిపేజీ తరువాయి...

డిటైల్డ్ రిపోర్ట్ వచ్చాక పెద్దలు ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. కాంగ్రెస్ పెద్ద పార్టీ కాబట్టి చెప్పుకునే స్వేచ్ఛ ఎక్కువ ఉంటుందని మహేశ్ తెలిపారు. స్వేచ్ఛ హద్దులు దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని.. తనతో సహా అందరూ హద్దుల్లో ఉంటే మంచిదన్నారు. ప్రతి కుటుంబంలో సమస్యలు ఉన్నట్టుగానే కాంగ్రెస్ కుటుంబంలో కూడా ఉంటాయన్నారు. 'కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు న్యాయం జరుగుతుంది.. ఇది సీఎం మాట, నా మాట, మీనాక్షి నటరాజన్ మాట. ఎవ్వరికీ కూడా 100 శాతం న్యాయం చేయలేం.. నేను వాస్తవాలు మాట్లాడతా. 70 శాతం పదవులు పాత కాంగ్రెస్ నాయకులకే దక్కేలా అధిష్ఠానం హామీ ఇచ్చింది. ములుగులో మంత్రి సీతక్క పాత నాయకులకే పదవులు ఇచ్చారని తెలిపారు. సోషల్ మీడియాలో బిఆర్ఎస్, బిజెపిలు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నాయని మహేశ్ మండిపడ్డారు. సోషల్ మీడియాపై కేటీఆర్ ఆశలు పెట్టుకున్నారని.. కత్తి దూసినోడు కత్తికే చనిపోతాడు అన్నట్టు కేటీఆర్ను సోషల్ మీడియానే ఖతం చేస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్ల బిఆర్ఎస్ చేసిన దోపిడీ, భూ దందా, అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదన్నారు. మల్లన్నసాగర్ కట్టేటప్పుడు ఎంతమందిపై కేసులు పెట్టి జైలుకి పంపారో జనాలు మర్చిపోలేదని తెలిపారు. ప్రధాని మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో మెదక్ ఎంపీ రఘునందన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉన్న ఉద్యోగాలు తీసేసిన ఘనత ప్రధాని మోదీది అంటూ విరుచుకుపడ్డారు. మోదీ హవా తగ్గిందని.. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఆయన ఇంటికి పోక తప్పదన్నారు. ప్రజలు 39 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా ఇస్తే కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలలో ప్రజాస్వామ్య తక్కువన్నారు. దళితుడు రాజయ్య డిప్యూటీ సీఎంగా ఉంటే రాత్రికి రాత్రే పదవి నుంచి తొలగించారని, ఈటల రాజేందర్ను మెడ పట్టి గెంటేశారని మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## మహిళలకు తమిళ సీఎం విజయ్ వరాలు

పడనుంది. మహిళలు, ట్రాన్స్ జెండర్ల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని మరింత విస్తరిస్తూ 'వెట్రి పయన తిట్టం' పథకాన్నీ సీఎం విజయ్ ప్రకటించారు. ఈ పథకం ద్వారా ట్రాన్స్ జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రకటించడంతో పాటు మహిళల కోసం దీని పరిధిని విస్తరించారు. ఇకపై ఎక్స్ప్రెస్, లిమిటెడ్ స్టాప్ సర్వీస్, డీలక్స్ సర్వీసుల బస్సుల్లోనూ మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నారు. ఉచిత ప్రయాణం పొందేందుకు ఆదాయ పరిమితి, ప్రయాణాల సంఖ్యపై ఎలాంటి నిబంధనలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. కాగా, గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2 నుంచి ఈ పథకం అమల్లోకి రానుందని తెలిపారు. అలాగే, అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ మరో సంచలన నిర్ణయం ప్రకటించారు. చెన్నై శివార్లలోని పరందూర్ రెండో విమానాశ్రయం నిర్మించాలన్న ప్రతిపాదనను తమ ప్రభుత్వం విరమించుకుంటున్నట్లు తెలిపారు. విమానాశ్రయాన్ని వ్యతిరేకిస్తూ ఆందో ళనలు చేస్తున్న వారికి తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. 'పరందూర్ విమా నాశ్రయ ప్రాజెక్టును విరమించుకుంటున్నాం. ప్రతిపాదిత విమానాశ్రయానికి వ్యతి రేక 0గా పోరాడుతున్న నిరసనకారులకు నేను అండగా ఉంటా' అని విజయ్ పేర్కొన్నారు.



## నాపై నిఘా పెట్టారు.. సీఎం సోదరుడిపై ఎంపీ అర్వింద్ సంచలన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి...

ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ను ఉద్దేశించి ఆయన ఒక పోస్ట్ చేశారు. "డీజీపీ సీవీ ఆనంద్ గారూ, మీరు నాకు దశాబ్దాలుగా తెలుసు. మిమ్మల్ని ఎప్పుడూ ఒక సమర్థవంతమైన అధికారిగానే పరిగణించాను. అయితే, ముఖ్యమంత్రి సోదరుడి ఆదేశాల మేరకు ఒక ఏసీపీ స్థాయి అధికారికి నా కదలికలను పర్యవేక్షించే బాధ్యతను అప్పగించినట్లు నా దృష్టికి వచ్చింది" అని అర్వింద్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల పనితీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "తెలంగాణ పోలీసులు రాజ్యాంగానికి, చట్టబద్ధమైన అధికార యంత్రాంగానికి లోబడి పనిచేస్తారా? లేక ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల ఆదేశాల మేరకు నడుచుకుంటారా అనేది ఇక్కడ ఉత్పన్నమవుతున్న ప్రాథమిక ప్రశ్న" అని ఆయన నిలదీశారు. పోలీసులు కేవలం చట్టానికి మాత్రమే జవాబుదారీగా ఉండాలని, ఏ రాజకీయ కుటుంబానికీ కాదని తాను ఆశిస్తున్నట్లు అర్వింద్ స్పష్టం చేశారు.

# అమెరికా టూర్ రద్దును ఊరికే వదలబోం...

మొదటిపేజీ తరువాయి...

ట్రిలియన్ డాలర్ల ఎకానమీ తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా తెలంగాణ ఆర్థిక పురోభివృద్ధి దిశగా వెళ్లాలనే తమ యోచన అని పేర్కొన్నారు. మోదీ ఇంకా గుజరాత్ ముఖ్యమంత్రిలానే వ్యవహరిస్తున్నారనిదేశానికి ప్రధాన మంత్రిగా వ్యవహరించడం లేదని సీఎం విమర్శించారు. గుజరాత్ నేతలు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విరుచుకుపడ్డారు. గుజరాత్ ఆధిపత్యానికి చెప్పుకొచ్చారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తెలంగాణ సీఎం పర్యటనకు నిరాకరించడం 4కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. ఇది స్పష్టమైన రాజకీయ వివక్ష రాష్ట్ర రాష్ట్ర అభివృద్ధిని అదుకోవడమేనన్నారు. వైబ్రెంట్ గుజరాత్ రాష్ట్ర సీఎం అమెరికాలో ర్యాలీలు చేశారని, పెట్టుబడుల కోసం ఎనిమిది రోజులు అక్కడ పర్యటించిన విషయాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తమ పర్యటనను ఎందుకు అడ్డుకున్నారో కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం పదే పదే తెలంగాణ వ్యతిరేక భావజాలాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను గుజరాత్కు మళ్లించుకొనేందుకు కుట్రలు చేశారంటూ మండిపడ్డారు. టీబీజేపీ నేతలు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. విచక్షణ కోల్పోయి. ప్రభుత్వం, తన అధికారిక పర్యటనలపై బీజేపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. బీజేపీ నేతలపై ఆరోపణలు చేయదలచుకోలేదని.. ఎందుకంటే వారికి అ స్థాయి లేదంటూ వ్యాఖ్యానించారు. పెట్టుబడుల సాధన కోసం, గతంలోనూ విదేశీ పర్యటనకు వెళ్తామని వివరించారు. ఢిల్లీలో ఉన్న కొందరు బీజేపీ నేతలు కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తన అధికారిక పర్యటనపై కేంద్రానికి అవాస్తవాలు చెప్పారని మండిపడ్డారు. 'మేము ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. నా పర్యటన పూర్తి వివరాలు కేంద్రానికి ఇచ్చాం. విద్య, క్రీడల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలని సంకల్పించాం. అమెరికా పర్యటనలోప్రఖ్యాత యూనివర్సిటీలు, పెట్టుబడిదారులను కలుస్తామని కేంద్రానికి చెప్పాం. రాజకీయ కారణాల వల్ల అనుమతి నిరాకరిస్తున్నట్లు కేంద్ర విదేశాంగశాఖ మాకు బదులిచ్చిందని అన్నారు. అందుకే ఇంగ్లండ్ పర్యటనకు అనుమతి ఇచ్చారు.. అమెరికా పర్యటనను ఎందుకు తిరస్కరించారని ప్రశ్నించారు. గుజరాత్ సీఎంకి అమెరికా, కెనడా పర్యటనలకు అనుమతిచ్చారు. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే. తిరస్కరణకు రాజకీయ కారణాలు చెబుతున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీబీజేపీ ఎంపీలు గుజరాత్ను సపోర్ట్ చేస్తున్నారా? టీబీజేపీ ఎంపీలకు తెలంగాణ అభివృద్ధి అవసరం లేదా? అని ప్రశ్నించారు. 'నా పర్యటనను అడ్డుకోవడమంటే. అభివృద్ధిని అడ్డుకోవడమే నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణపై వివక్ష చూపించడమే. నా పర్యటనను అడ్డుకున్నారు.. మా లక్ష్యాలను అడ్డుకోలేరు. నాది చాటుమాటు పర్యటన కాదు.. అధికారిక పర్యటన, విదేశాల్లో ఉండగా స్పందిస్తే. దేశద్రోహి అనేవారు. అందుకే ఇక్కడికి వచ్చి కేంద్రం వైఖరిపై మాట్లాడుతున్నా. ఏ విదేశీ పర్యటన అయినా భారత ఎంబసీ పర్యవేక్షిస్తుంది. మా పర్యటన వివరాలను వారే కేంద్రానికి తెలియజేస్తారు. ఇందులో రహస్యం ఏముంది' అని ప్రశ్నించారు. కేంద్రానికి తెలంగాణ అంటే చులకన, చిన్నచూపు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. తన పర్యటనను అడ్డుకోవడం పూర్తిగా వివక్షే అని అన్నారు. ఈ అంశాన్ని రాహుల్, ఖర్గే పార్లమెంట్లో ప్రస్తావిస్తారని తెలిపారు. విదేశాంగశాఖ అధికారి బీజేపీలో చేరడం మంచిదని హితవు పలికారు. కాంగ్రెస్ సీఎంననే తన పర్యటనను అడ్డుకున్నారని ఆరోపించారు. మెట్రో సహా చాలా అంశాల్లో కేంద్రం సహకరించట్లేదన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మోదీకి బీజేపీ పాలిత రాష్ట్రాలు తప్ప.. ఇతర ప్రాంతాల అభివృద్ధి అ అవసరం లేదన్నారు. కేంద్రం వివక్షను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం నన్ను అడ్డుకున్నా. నా లక్ష్యాన్ని అడ్డుకోలేదన్నారు. డిసెంబర్లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తాం. హైదరాబాద్లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తాం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్ర చేస్తోంది. మన రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే వారి లక్ష్యం. తెలంగాణ పై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలి. ప్రధాని మోదీ గుజరాతకు బ్రాండ్ అంబాసిడర్ మాదిరిగా వ్యవహరిస్తున్నారు. భారత్కు వచ్చే పెట్టుబడులన్నీ గుజరాలకు రావాలని మోదీ చూస్తున్నారు. తెలంగాణ సీఎం పర్యటనను అడ్డుకోవడం గురించి పార్లమెంటులో లేవనెత్తుతాం. దీన్ని వదిలిపెట్టేది లేదు. మద్దనీ న్యూయార్క్ ప్రజలు ఎన్నుకున్న మేయర్ ఆయనేమీ అసాంఘిక శక్తికాదు కదా అని అన్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా పాక్ వెళ్లి ఆయన మిత్రుడితో కలిసి బిర్యానీ తిని రాలేదా? మేం మాత్రం పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లకూడదా? మోదీ ప్రధాని అయ్యాక ప్రజాస్వామ్యం సన్నగిల్లింది. నిరంకుశత్వం పెరిగింది. మోదీ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం.. ఆయన వైఖరితో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు దెబ్బతింటున్నాయి. బీఆర్ఎస్ నేతలు హరీశ్, కేటీఆర్, కవిత పిల్లలు విదేశాల్లో చదువుకుంటున్నారు. వారికి అమెరికా పర్యటనలకు అనుమతులు వస్తున్నాయి. సీఎంగా నా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వడంలేదు. నేనూ హార్వర్డ్ యూనివర్సిటీలో చదివాను. ఒప్పందాల విషయంలో అమెరికా నుంచి నాకు ఆహ్వానం ఉందన్నారు. ఈ ప్రెస్మీట్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్కుమార్ రెడ్డి, పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి, సీతక్క పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మ్యాపింగ్ కాని ఓటర్లకు
## నోటీసులు త్వరగా అందించాలి

**అదనపు కలెక్టర్ డేవిడ్**

**ఈ నెల 27న గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి**

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి వారం సమావేశాలు**

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 24:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లు, అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు త్వరగా అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా సంబంధిత ఓటర్లకు నోటీసులు నిర్దిష్ట సమయంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.హైదరాబాద్‌లోని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి కార్యాలయం నుంచి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి పాల్గొన్నారు. మ్యాపింగ్ కాని ఓటర్లు, అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా నిర్దిష్ట సమయంలో నోటీసులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి బుధవారం డివిజన్ స్థాయిలో, గురువారం కలెక్టరేట్‌లో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ నెల 27న జిల్లాలోని ప్రతి గ్రామం, వార్డులో సభలు నిర్వహించి ఓటర్ల జాబితాను చదివి వినిపించడంతో పాటు, ఫారం-6, 7, 8 దరఖాస్తుల స్వీకరణకు చర్యలు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్లు రియాజ్ అలీ, సూర్యప్రకాష్‌రావు, కవిత, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జననినాదం
మంగళవారం 25 ఆగష్టు 2026

# వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 24:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2026 కార్యక్రమంలో భాగంగా కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం రాష్ట్ర మంత్రి ఛాంబర్ నుండి, హైదరాబాద్ నుండి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులతో వనమహోత్సవం- 2026 లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 56 శాతం లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందని, కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోటు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేకపోయామని, ఇక నుండి కురిసే వర్షాల నీటిని ఒడిసిపట్టి, నిల్వచేసి సెప్టెంబర్ చివరి వారం లోగా 100 శాతం లక్ష్యాలను సాధించాలని తెలిపారు. అటవీ శాఖ నర్సరీలలో తగినన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని, గుర్తించబడిన ప్రాంతాలలో ఎంపిక చేసిన మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలను నాటడమే కాకుండా సంరక్షణ కూడా చేపట్టాలని, నాటిన ప్రతి మొక్క బ్రతికేలా చూడాలని, పశువులు, జంతువుల నుండి కాపాడేందుకు నాటిన మొక్కలకు ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ లలో విరివిగా మొక్కలు నాటాలని, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేయాలని, దేవాలయాల ప్రాంగణాలలో ప్రత్యేకమైన ఎంపిక చేసిన మొక్కలను నాటేందుకు అటవీశాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయడంలో భాగంగా ప్రజలందరికీ తెలిసే విధంగా మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం- 2026 లో భాగంగా 41 లక్షల మొక్కలను లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటి వరకు 27 లక్షల మొక్కలను నాటడం జరిగిందని, నిర్ణీత గడువులోగా 100 శాతం లక్ష్యాలను సాధించే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

**పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్**
**కన్నెపల్లిలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ**



**జననినాదం,తిర్యాణి 24:** అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రేషన్ షాపులో సోమవారం డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీని ఆయన ప్రారంభించారు. అర్హులైన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ విధానంతో రేషన్ సరుకుల పంపిణీ మరింత పారదర్శకంగా జరుగుతుందన్నారు. డిజిటల్ రేషన్ కార్డులతో అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందుతాయని, అర్హత గల ఏ ఒక్క కుటుంబం సంక్షేమ పథకాలకు దూరం కాకుండా చూడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుంరం మాన్కు, పంచాయతీ కార్యదర్శి మాధవి, వీఆర్ఏ గణేష్, లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు.

# సిగ్నల్ కష్టాలు.. కొండలెక్కి ఈ-కేవైసీ..!

**తిర్యాణి మండలంలో రేషన్ డీలర్ల వినూత్న ప్రయాస**



**జననినాదం,తిర్యాణి 24:** మండలంలోని మారుమూల గ్రామాల్లో రేషన్‌కార్డుదారుల ఈ-కేవైసీ నమోదు ప్రక్రియ డీలర్లకు పెద్ద సవాల్‌గా మారుతోంది. ఆయా ప్రాంతాల్లో సరైన మొబైల్ సిగ్నల్స్ అందకపోవడంతో ఆన్‌లైన్ సర్వర్లు మొరాయిస్తున్నాయి. దీంతో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు రేషన్ డీలర్లు వినూత్న మార్గాన్ని ఎంచుకున్నారు. సిగ్నల్ లభించే ప్రాంతాల కోసం అన్వేషిస్తూ కొండలు, అటవీ ప్రాంతాల్లోకి వెళ్లి మరీ వేలిముద్రల నమోదు ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ.. లబ్ధిదారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో డీలర్లు ఈ బాధ్యతాయుతమైన నిర్ణయం తీసుకుంటున్నారు. సిగ్నల్ అందే ఎత్తైన కొండ ప్రాంతాలు, అటవీ అంచులకు వెళ్లి అక్కడికక్కడే ఆన్‌లైన్ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు డీలర్లు తెలిపారు. సాంకేతిక లోపాలు ఎంతలా వేధిస్తున్నా, పట్టువదలక తమ వంతు బాధ్యతగా ఈ-కేవైసీని పూర్తి చేస్తున్న డీలర్ల అంకితభావాన్ని స్థానికులు కొనియాడుతున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 24:** ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి. రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం కుందారం గ్రామానికి చెందిన ఝాన్సీ స్వయం సహాయక సంఘం సభ్యులు తమ సంఘంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మహమ్మద్ మక్బూల్ పెద్ద మనుషుల సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం తనకు రావలసిన వాటాను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతినగర్ వాసులు తమ కాలనీలో రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన కొండగొర్ల చంద్రశేఖర్ తమకు కన్నేపల్లి మండలం పోలంపల్లి శివారులో గల భూమి ఆన్ లైన్ లో ఇతరుల పేరిట నమోదు అయిందని, ఈ పొరపాటున సవరించి తమ పేరిట మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్సెట్టిపేట మండలం ఊత్కూర్ కు చెందిన తనుగుల సందీప్ కుమార్ తాను, తన భార్య దివ్యాంగులమని, నిరుపేదలమని, తమకు జీవనోపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని భగత్ సింగ్ నగర్ టు చెందిన ఎం.ప్రభావతి తనకు కొంత స్థలం ఉందని ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వేమనపల్లి మండలం ముల్కలపేట గ్రామానికి చెందిన తగరం పరంజ్యోతి తమ భూమి నిషేధిత జాబితాలో చూపుతోందని, సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం నంబాల గ్రామానికి చెందిన శనిగారపు బాపు తమ ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయిందని, భూమి కాగితాలు, ఖరీదైన వస్తువులు, మంచాలు, బట్టలు పూర్తిగా కాలిపోయాయని, తమ కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 24:** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న అల్పాహారం పోషక విలువలతో సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల కేంద్రీకృత వంటశాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ క్రమంలో హరే కృష్ణ ఫౌండేషన్ వారు కార్యక్రమం నిర్వహణకు ముందుకు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ఉదయం వేళలో పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, విద్యాభ్యాసానికి తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 23.75 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజల సంక్షేమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో
# గ్రామ/వార్డు సభలు నిర్వహించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 24:** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 వ తేదీన గ్రామ/వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు,ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ/వార్డు సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో గ్రామ/వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటర్ల జాబితా, ఎ.ఎస్.డి.(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్ల సమక్షంలో చదివి వినిపించాలని తెలిపారు. గ్రామ/వార్డు సభల నిర్వహణ సమయంలో బూత్ స్థాయి అధికారులు ఫారం-6, 7, 8 అందుబాటులో ఉంచుకోవాలని, ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నోట్ చేసుకోవాలని తెలిపారు. అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన వివరాలు బూత్ స్థాయి అధికారుల ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని, పెండింగ్ లో ఉన్న నోటీసుల జనరేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి నోటీసులు అందించాలని తెలిపారు. అవసరం ఉన్నచోట అదనపు ఎ.ఈ.ఆర్.ఓ.ల సంబంధిత ప్రతిపాదనలు రేపటి లోగా పంపించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన నోటీసుల జనరేషన్ దాదాపు పూర్తి కావచ్చిందని, నోటీసులను సంబంధిత ఓటర్లకు 3 రోజులలోగా అందిస్తామని తెలిపారు. కార్యాచరణ ప్రకారం గ్రామ/వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని, అదనపు ఎ.ఈ.ఆర్.ఓ ల సంబంధిత ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల్లో సమస్యలు పరిష్కరించాలి

**బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు హనుమాండ్ల జగదీష్**
**ప్రజావాణిలో బీఆర్ఎస్ శ్రేణుల వినతి**



జననినాదం,తిర్యాణి 24: మండలంలోని ప్రజా సమస్యలను రెండు నెలల్లో పరిష్కరించాలని, లేదంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు హనుమాండ్ల జగదీష్ అన్నారు. సోమవారం ఎంపీడీవో ఆఫీసులో నిర్వహించిన ప్రజావాణిలో సుమారు 200 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, అభివృద్ధి పనుల బిల్లుల సమస్యలు ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులు పూర్తయినా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బీటీ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. రెండు నెలల్లో సమస్యలు పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ టెంట్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీదేవి, మాజీ జెడ్పీటీసీ కమల, నాయకులు ముత్యం రాజయ్య, కిలిశెట్టి శంకర్, బుర్ర మధుకర్, తోట లచ్చన్న, ఎదుల మల్లేష్, వెన్న సంతోష్, శ్యామ్, అర్జున్, ఆకుల సత్తయ్య, సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి:**
**అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 24:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా సిర్పూర్-టి మండల కేంద్రానికి చెందిన షకీల్ హుస్సేన్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో క్యాటరింగ్ సప్లై చేసినందుకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం దూరాతండా గ్రామస్థులు తమ గ్రామ ఆశా కార్యకర్తను తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.రెబ్బెన మండలం గోనేటి గ్రామానికి చెందిన రైతులు తమ ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో బోర్లు ఏర్పాటు చేసుకున్నామని, వాటికి విద్యుత్ సరఫరా కల్పించాలని కోరారు. ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన మసాడె అరుణ్ తన కుమారుడికి గురుకుల విద్యాలయంలో సీటు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. దహేగాం మండలం కమ్మరపల్లి గ్రామానికి చెందిన జరుపుల సురేష్ తన తండ్రి పేరుతో ఉన్న భూమిని తన పేరుపై విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు.పెంచికలపేట మండలం గుండెపల్లి గ్రామానికి చెందిన తలండి ముత్తుబాయి తాము సాగు చేస్తున్న ప్రభుత్వ భూమికి తమ పేరుపై పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు.ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి.ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## మహిళను వేధించిన వ్యక్తి అరెస్ట్



**కరీంనగర్ రూరల్ 24:** మమ్మెక్కల్ గ్రామానికి చెందిన ఓ వివాహితను బెదిరించి లైంగికంగా వేధించిన సీతారాంపూర్‌కు చెందిన బైక్ మెకానిక్ మెడిదొడ్డి సాయికుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరిచయాన్ని ఆసరాగా చేసుకుని ఫోన్‌లు, మెసేజ్‌లు చేయడంతో పాటు భర్త లేని సమయంలో ఇంటికి వచ్చి బెదిరించి వేధించినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలు, సాక్షుల వాంగ్మూలాలను సేకరించారు. పరారీలో ఉన్న సాయికుమార్ గణేశ్‌నగర్‌లోని తన బైక్ మెకానిక్ షాపు వద్ద ఉన్నట్లు సమాచారం అందడంతో కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. బాధితురాలికి భరోసా సెంటర్ ద్వారా సహాయం అందించి, వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

## ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 1000 మొక్కలను నాటాలి

**సిద్దిపేట 24:** నేడు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 1000 ముక్కలను నాటాలని కలెక్టర్ కె. హైమావతి అధికారుల ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షం కురుస్తుందని మరో రెండు, మూడు రోజులు కంటిన్యూగా వర్షం పడే అవకాశం ఉన్నందున మొక్కలు నాటడానికి ఇది సరైన సమయమని అన్నారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా 17 లక్షల 68 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అన్నారు. ఇప్పటికే మొక్కలు నాటడానికి 2 లక్షల పైగా గుంతలు త్రవ్వి సిద్ధంగా ఉంచడం జరిగిందని, మిగతా గుంతలు తవ్వి మొక్కలు నాటి జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ లతోపాటు అని మున్సిపాలిటీలలో నిర్దేశిత మీద మొక్కలు నాటాలని, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ఇరిగేషన్ శాఖ ఖాళీ భూములలో మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అధికారులను, ప్రజలను ఇన్వాల్వ్ చేస్తూ శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు నాటాలని, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. అదేవిధంగా వర్షాలు కురుస్తున్నందున దోమలు పెరిగే అవకాశం ఉన్నందనీ అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో రేపు శానిటేషన్



కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో గల 780 మంది టీబీ పేషెంట్స్ మెడిసిన్స్ వాడడంపై వైద్య శాఖ అధికారులతో రివ్యూ చేయాలని అన్నారు. సెన్సెస్ 2027 కు సంబంధించి వివిధ శాఖలకు ప్రొఫార్మా అందించడం జరిగిందని ఆ ప్రొఫార్మర్ ప్రకారం వివరాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మెగా ప్లాంటేషన్ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు.


## ప్రజావాణికి 21 వినతులు



**జననినాదం,తిర్యాణి 24:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో నాగేశ్ తెలిపారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు అధికారులకు వినతిపత్రాలు అందజేయగా వాటిలో బీటీ రోడ్ల నిర్మాణానికి సంబంధించి 15, సీసీ రోడ్డు కోసం ఒకటి, నూతన రేషన్‌షాపు మంజూరు కోసం ఒకటి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ఒకటి, పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం ఒకటి, అంగన్‌వాడీ బిల్లు మంజూరు కోసం ఒకటి, గ్రామపంచాయతీ భవనం పూర్తి చేయాలని కోరుతూ ఒక దరఖాస్తు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారని, అందిన దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ పితామహుడులి

### బీపీ మండల్ 108వ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**జననినాదం,క్యాతనపల్లి ఆగస్టు 24:** నేడు జరిగే బిసి రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ 108వ జయంతి కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని ఉదయం11 గంటలకు మందమర్రి బస్టాండ్ జయశంకర్ చౌరస్తాలో బీసీల ఆరాధ్య దైవం బీసీ రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ 108 జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ కుల సంఘాల నాయకులకు ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులకు ప్రజా సంఘాల నాయకులు సామాజిక ఉద్యమకారులకు విద్యార్థులకు పాత్రికేయులకు మేధావులకు విద్యార్థి సంఘాల నాయకులకు పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నానని వి హెచ్ పి ఎస్ జాతీయ నాయకులు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు పెద్దపెల్లి సత్యనారాయణ కోరారు

## పీస్ కమిటీ సమావేశం నిర్వహించిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 24:** మీలాద్ ఉన్ నబీ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కొన్ని సూచనలు చేశారు.మీలాద్ ఉన్ నబీ ఈద్ ఎ మిలాద్ పండుగను పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధ్యక్షతన కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పండుగను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు,మత పెద్దలతో సీపీ చర్చించారు.పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.జూలూసులు, ర్యాలీలు నిర్వహించే సందర్భంలో ముందస్తు అనుమతులు తీసుకుని, నిర్ణయించిన మార్గాల్లో మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ర్యాలీలు,జూలూసుల సమయంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు స్వచ్ఛంద సేవకులను నియమించుకోవాలని తెలిపారు.అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్‌లు, డీజేలు,ఇతర పరికరాలను నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగించకూడదని సూచించారు. చిన్నారులు,వృద్ధులు, విద్యార్థులు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. మతపరమైన మనోభావాలను దెబ్బతీసే ప్రసంగాలు, పాటలు,నినాదాలకు



దూరంగా ఉండాలని, ఇతర మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని కోరారు.యువత ముఖ్యంగా శాంతి,క్రమశిక్షణతో వ్యవహరించి ఎలాంటి గొడవలు,వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు.పండుగ కార్యక్రమాల సమయంలో మహిళలు,చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ర్యాలీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీసు అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.మతపరమైన కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.పండుగ సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లు,ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడతామని తెలిపారు.కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు,పుకార్లు సృష్టించే అవకాశం ఉందని,ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు చేసే అవకాశం ఉన్నందున ప్రజలు అటువంటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని కోరారు. ఏదైనా సమాచారం నిజమా,కాదా అనే విషయాన్ని స్థానిక పోలీసులను సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే డయల్ 112, కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656597 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని తెలిపారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి,మత ఘర్షణలు జరిగేలా లేదా శాంతిభద్రతల సమస్యలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, నిరంతరం నిఘా ఉంచాలని,ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగలను ప్రజలు సంతోషంగా జరుపుకునేలా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సీపీ అధికారులను ఆదేశించారు.శాంతి,సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవంతో మీలాద్ ఉన్ నబీ పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె.శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,రామగుండం సీఐ కృష్ణ కుమార్, బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు,స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ భీమేష్,ఆర్ఐ రమేష్, పెద్దపల్లి ఎస్ఐ నరేష్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ చంద్రశేఖర్,చెన్నూర్ టౌన్ ఎస్ఐ శ్యామ్ పటేల్,మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ క్రాప్ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

### ఏఈవో శేఖర్



**జననినాదం,సిర్పూర్(యు),ఆగష్టు 24:** మండల కేంద్రంలోని గ్రామ పరిధిలో డిజిటల్ క్రాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఏఈవో శేఖర్ సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించి, వాలంటీర్లు, క్షేత్రస్థాయి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పొలాల్లో సాగవుతున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఖచ్చితంగా నమోదు చేయాలని, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వేతో రైతులకు భవిష్యత్తులో వివిధ ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సహాయం పొందేందుకు ప్రయోజనం కలుగుతుందన్నారు. సర్వేను వేగవంతం చేస్తూనే వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సర్వే విజయవంతానికి రైతులు గ్రామస్థాయి వాలంటీర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

## లింగాపూర్ ఎంపీడీఓగా సుధీర్‌రెడ్డి



**జననినాదం,సిర్పూర్(యు),లింగాపూర్ఆగష్టు 24:** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీఓ) సి. సుధీర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆదిలాబాద్ జిల్లాలో ఎంపీఓగా పనిచేసిన ఆయనకు పదోన్నతిపై లింగాపూర్ ఎంపీడీఓగా పోస్టింగ్ లభించింది. బాధ్యతలు స్వీకరించిన సుధీర్‌రెడ్డిని కార్యాలయ సిబ్బంది అభినందించారు. మండల అభివృద్ధి, గ్రామ పంచాయతీల పరిపాలనతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.

## సీలింగ్ భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించాలి

### సిపిఐ మందమర్రి పట్టణ కార్యదర్శి కామెరా దుర్గరాజ్

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 24:** మందమర్రి శివారులోని సీలింగ్ పట్టా భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న ఫామ్‌హౌజ్ నిర్మాణాన్ని తక్షణమే తొలగించి, ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ మందమర్రి పట్టణ కార్యదర్శి కామెరా దుర్గరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 347/2 లో గల 3 ఎకరాల 20 గుంటల భూమిని 1/70 చట్టం ద్వారా గతంలో సీలింగ్ పట్టా కింద భూనేని రాజుకు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. సదరు వ్యక్తి మరణించడంతో, అతనికి వారసులు లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూ కబ్జాదారులు ఆ భూమిని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ భూమి 1/70 చట్టం పరిధిలో ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఫామ్‌హౌజ్ నిర్మాణం చేపడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే



స్పందించి సర్వే నెంబర్ 347/2 భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను కూల్చివేసి కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మందమర్రి మండల కార్యదర్శి తాళ్లపల్లి వీరయ్య ఏ ఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంటోనీ దినేష్ ఉప్పులేటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## పాములవాడ బడిలో జిల్లా బృందం తనిఖీ



**జననినాదం,సిర్పూర్(యు),ఆగష్టు 24:** మండలంలోని పాములవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా స్థాయి ప్యానల్ ఇన్‌స్పెక్షన్ టీమ్ సోమవారం తనిఖీ చేశారు. బడిలో తరగతులు, సబ్జెక్టులు, విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా టీచర్లు బోధిస్తున్న తీరును పరిశీలించి పిల్లల స్పందనను గమనించారు. అలాగే పాఠశాల పరిశుభ్రత, అమలవుతున్న కార్యక్రమాలు, రికార్డుల నిర్వహణ, మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు. టీచర్లు కృత్యాధారిత బోధనతో పిల్లలకు పాఠాలు చెబుతున్న తీరును, విద్యార్థుల స్పందనను బృందం అభినందించారు. అనంతరం బడి అభివృద్ధి, పిల్లల ప్రగతి కోసం తీసుకోవాల్సిన చర్యలపై టీచర్లకు పలు సూచనలు చేశారు.

## శ్రావణంలో 'ఖోడంగ్' సందడి

### ఆదివాసీ గూడాల్లో మారుగోల్ల కర్ర గుర్రాలతో చిన్నారులు

***జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 24:*** *శ్రావణ మాసం వచ్చిందంటే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ గూడాల్లో 'ఖోడంగ్' సందడి కనిపిస్తుంది. చిన్నారులు వెదురు కర్రలతో ప్రత్యేకంగా తయారు చేసిన మారుగోల్ల కర్ర గుర్రాలపై నడుస్తూ గ్రామ వీధుల్లో ఆటపాటలతో అలరిస్తున్నారు. టకటకా అడుగులు వేస్తూ కేరింతలు కొడుతూ సందడి చేస్తున్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం శ్రావణ మాసంలో జామడ అమావాస్య నుంచి పోలాల అమావాస్య వరకు నెల రోజుల పాటు ఈ ఆచారాన్ని కొనసాగిస్తారు. గ్రామ వీధులు, శివారు ప్రాంతాలు, రహదారులపై చిన్నారులు మారుగోల్లతో నడుస్తూ ఉత్సాహంగా గడుపుతారు. వెదురు కర్రలపై నడిచే ఈ సంప్రదాయాన్ని ఆదివాసీలు గోండి భాషలో 'ఖోడంగ్'గా పిలుస్తారు. ఆధునిక కాలంలోనూ పూర్వీకుల ఆచారాలను కొనసాగిస్తూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేస్తున్న ఈ సంప్రదాయం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.*



Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460